# Stage for Aviation Expo

| | | | | | |
|---|---|---|---|---|---|
| Pub Date: | 02 Dec 2015 | Publication: | Eenadu | Edition: | Bangalore |
| Journalist: | Bureau | Language: | Telugu | Page No.: | 1, 12 |
| CCM: | 61.77 | MAV: | 109615.67 | Circulation | 31087 |






**విహంగ.. వీక్షణం :** బెంగళూరులో వాయుయాన వాహనాల సాంకేతిక నిపుణులు (ఏరోనాటికల్ ఇంజినీర్లు) నవ్య లోహ విహంగాల నమూనాలు ఆవిష్కరించారు. వాటి ప్రదర్శన ఇలా... వివరాలు 12లో!

# 'వాయుయాన' ప్రదర్శనకు వేదిక!

## ● వెయ్యి ఎకరాల కేటాయింపు ● మంత్రి రోషన్‌బేగ్ వెల్లడి




స్మరణ సంచికను ఆవిష్కరించిన మంత్రి రోషన్ బేగ్, ఇండియా ఎంఆర్‌ఓ ప్రతినిధులు

**బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే :** విమానాల తయారీ, మరమ్మతులు, పరీక్షలకు సంబంధించి వేర్వేరు సంస్థల నిపుణులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, డిఫెన్స్ ఎక్స్‌పో- 2015ను సమాచార శాఖ మంత్రి రోషన్‌బేగ్ మంగళవారం ఇక్కడ ప్రారంభించారు. ప్రత్యేకంగా రూపొందించిన స్మరణ సంచికను ఆయన ఆవిష్కరించారు. అంతరిక్ష, విమానయాన రంగాలకు కర్ణాటక ప్రభుత్వం మొదటి నుంచి ప్రాధాన్యమిస్తోందని ఆయన గుర్తు చేశారు. ఇస్రో, హెచ్‌ఏఎల్, బీఈఎల్ తదితర సంస్థలు ఇక్కడ వేళ్లూనుకునేందుకు ఇదే కారణమని వివరించారు. విమానాల తయారీ, మరమ్మతు తదితరాలకు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో వేయి ఎకరాలను అట్టిపెట్టినట్లు రోషన్‌బేగ్ తెలిపారు. అక్కడే వాయుయాన విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలన్న లక్ష్యాన్ని ప్రస్తావించారు. విమానయాన రంగంలో కర్ణాటక అగ్రస్థానంలో కొనసాగుతుందని గుర్తు చేశారు. విమాన తయారీ పరిశ్రమతో పాటు, ఇతర రంగాల్లో పరిశ్రమలను, వ్యాపారాలను ప్రారంభించేందుకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు ప్రభుత్వం ఏకగవాక్ష పథకం ద్వారా త్వరగా అనుమతులు మంజూరు చేస్తుందని ప్రకటించారు. బుధవారం సాయంత్రం వరకు ప్రదర్శన కొనసాగనుంది. హెలికాప్టర్ నమూనాలను ప్రదర్శించారు. ఎయిర్ ఇండియా ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్, హనీవెల్, ఎయిర్‌బస్ తదితర సంస్థల ప్రతినిధులు భరత్ మల్యాని, డాక్టర్ మిలిన్, రంగనాథన్, జగదీష్, ఎయిర్ ఇండియా ప్రతినిధి ఆశిస్ దాస్ గుప్త, మౌలిక సదుపాయాల శాఖ ప్రధాన కార్యదర్శి వందితా శర్మ తదితరులు పాల్గొన్నారు.